క్లుప్తంగా

శ్రీనివాస్‌రావుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ మైక్రో బయాలజీ విభాగం పరిశోధకుడు నల్లపు శ్రీనివాస్‌రావుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఏ స్టడీ ఆన్ మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా అమాంగ్ ప్రెగ్నెంట్ ఉమెన్ అండ్ ఆల్టర్‌నేటివ్ థెరపీస్ ఫర్ యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి శ్రీనివాస్‌రావుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ముంజం పర్యవేక్షణలో శ్రీనివాస్‌రావు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. శ్రీనివాస్‌రావు స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం అనుపాక గ్రామం. ఆయన ప్రస్తుతం హనుమకొండలోని ప్రశాంతి ఆస్పత్రిలో, అలాగే ఈవీఏ ఐవీఎఫ్‌లో ఎంబ్రియాలజిస్టుగా పనిచేస్తున్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు

విద్యారణ్యపురి: ప్రభుత్వ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూల్యాంకనం చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా డీఐఈఓ గోపాల్‌కు కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ బాధ్యులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, నాయకులు పాతూరి రాజిరెడ్డి, హరగోపాల్, గణపతి, భాస్కర్, గణేష్, అనిల్, రవికిరణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నివాళులర్పిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

కాజీపేట: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సెంట్రింగ్ మేస్త్రీ పాలడుగుల రమేష్ కుటుంబానికి ఆటో యూనియన్ నాయకులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. శ్రీస్వామి వివేకానంద గృహ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివకుమార్, గౌరవ అధ్యక్షుడు ఎర్ర రాజు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు, రాజారపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత



కుట్టు మిషన్ అందిస్తున్న ఐవీఎఫ్ ప్రతినిధులు

రామన్నపేట: వరంగల్ నగరంలోని 29వ డివిజన్ చెందిన మహిళకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు ఆదివారం కుట్టుమిషన్ అందించారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి మధు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. నిరుపేద వైశ్యులకే సేవా కార్యక్రమాలు పరిమితం కాకుండా జీవనోపాధి లేని వారికి కూడా అండగా నిలుస్తున్నామని చెప్పారు. పేదలకు కుట్టు మిషన్లను ఉచితంగా అందిస్తూ వారికి బాసటగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రతినిధులు గుమ్మడవెల్లి సురేష్, వల్లాల శైలజ, ఎలగందుల శ్రీధర్, పబ్బతి సత్యనారాయణ, జందు నాగేందర్, కొడకండ్ల సదాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 11న సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రెండ్ (ఎస్‌టీపీఎఫ్) ఆవిర్భావ సభను నిర్వహించనున్నారు. ఈమేరకు సంబంధించిన కరపత్రాలను కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం పూలే విగ్రహాల వద్ద ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గోపు సుధాకర్, గైని రవీందర్, దండు గూడం రవి, హరిబాబు, విజయ్‌కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మానవాళి రక్షకుడు ఏసుక్రీస్తు



హసన్‌పర్తి: ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



వరంగల్ మ్యూజికల్ గార్డెన్‌లో చీఫ్‌విప్..



కాజీపేట: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

హసన్‌పర్తి: సర్వమానవాళికి రక్షకుడు ఏసుక్రీస్తు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈస్టర్ వేడుకలను పురస్కరించుకుని హసన్‌పర్తి, గుండ్లసింగారం, కోమటిపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను చర్చిల నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, అటికం రవీందర్, నరేడ్ల శ్రీధర్, మణీందర్‌నాథ్, పిట్టల కుమారస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్ రెడ్డి, రాజేశ్వర్‌రావు, విజయ్, కల్పన, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, రైతబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకల్లో చీఫ్‌విప్, ఎమ్మెల్యే

వరంగల్ అర్బన్: వరంగల్ మ్యూజికల్ గార్డెన్‌లో బెత్లహేం బాప్టిస్ట్ చర్చి, ఏవాంజలికల్ బాప్టిస్ట్ చర్చి సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఈస్టర్ ఆరాధన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సోదా కిరణ్, జన్ను షీబారాణి అనిల్, బీఆర్‌ఎస్ నాయకులు కంజర్ల మనోజ్, మహమూద్ కుతుజ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ అరుణను సన్మానిస్తున్న మహిళలు

కాజీపేటలో ఈస్టర్ వేడుకలు

కాజీపేట: ప్రజల పాప పరిహారార్థం జేరుసలెం రాజా భటులతో శిక్షలు అనుభవించి అసువులు బాసిన ఏసుప్రభువు.. మూడు రోజుల అనంతరం పునరుత్థానుడైన రోజు సందర్భంగా కాజీపేట పట్టణంలో ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం కనుల పండువగా జరుపుకున్నారు. భక్తులు ప్రార్థన ఆలయాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ పి.విక్టర్ బాబురాజ్, సెయింట్ జోసఫ్ చర్చిలో ఫాదర్ శ్రావణ్, అల్ఫా ఓమెగా చర్చిలో బిషప్ జాన్ మార్కండేయ, సీఎస్ఐలో జోహర్ పాల్, రివైవల్ చర్చిలో బ్రదర్ కురియన్ తదితరుల ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది ధర్మసాగర్‌లోని కల్వరి కొండజాతరకు బయలుదేరి వెళ్లారు.



సోదా కిరణ్‌ను సన్మానిస్తున్న చర్చి ప్రతినిధులు

మామునూరులో..

మామునూరు: ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఖిలా వరంల్ మండల పరిధి మామునూరు, పడమర, మధ్యకోటలో తెలుగు బాపిస్ట్ చర్చి, కల్వరి చర్చిల్లో వేర్వేరుగా ఆదివారం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ మంద రేవగంధం, జేమ్స్ రాజు, మంద సునీల్, సింగారపు దేవానందం, గోపాల్, పోగుస్వామి, వడ్డెపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో..

నయీంనగర్: 53వ డివిజన్‌లో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ సోదా కిరణ్‌ను చర్చి ప్రతినిధులు సన్మానించారు.

లీకేజీ పేరుతో ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదు



మాట్లాడుతున్న చంద్రయ్య

కాజీపేట: కమలాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల విధులు నిర్వహిస్తూ పేపర్ లీకేజీ కేసులో అకారణంగా ఉద్యోగం కోల్పోయిన ఉపాధ్యాయురాలు సబియా మహాదత్‌కు న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య డిమాండ్ చేశారు. కాజీపేట పట్టణంలో ఆదివారం బాధిత ఉపాధ్యాయురాలితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయురాలకి యూనియన్ పక్షాన సంఘీభావం ప్రకటించారు. ఎలాంటి సంజాయిషీ అడగకుండా ఉద్యోగం నుంచి ఆమెను తొలగించడం సరికాదని విమర్శించారు. వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ ఉపాధ్యాయులపై ఇలాంటి తీవ్రమైన చర్యలకు పాల్పడలేదని గుర్తుచేశారు. హనుమకొండ డీఈఓ ఇచ్చిన సర్వీస్ రిమూవల్ ఉత్తర్వులను వెనక్కి తీసుకుని మహాదత్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు.

మానవ సేవే మాధవ సేవ



హన్మకొండ కల్చరల్: మానవ సేవే మాధవసేవ అని అవసరార్థులు, నిస్సహాయులకు సహాయ సహకారాలు అందించడం భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలంగాణ అర్చక సమాఖ్య ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. కాకినాడకు చెందిన పడాల రవిశేఖర్‌రెడ్డి కుమారుడు వినీల్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగులైన చిన్నారులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. మల్లికాంబ సంస్థ నిర్వాహకులు బండ రామలీల, కొడం కళ్యాణ్ పాల్గొన్నారు.

జక్రియాలో ఇఫ్తార్ విందు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రాయపురలోని జక్రియా ఫంక్షన్‌హాల్‌లో డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు హాజరైన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్, మాజీ కార్పొరేటర్లు రేపల్లె శ్రీనాథ్, తొట్ల రాజు, కాంగ్రెస్ నాయకులు కట్ల శ్రీనివాస్, సయ్యద్ విజయశ్రీరజాలీ, చందుపట్ల ధన్‌రాజ్, కొడిపాక గణేష్, రేపల్లె రంగనాథ్, సందెల విజయ్, వస్కుల శంకర్, రాజారపు స్వామి, బన్నీ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేయాలి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ప్రదీప్‌రావు



తూర్పుకోటలో కరపత్రాన్ని అందజేస్తున్న మహేష్

న్యూశాయంపేట: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా ప్రతీఒక్కరు కృషి చేయాలని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ తూర్పు నియోజకవర్గ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సూచించారు. నగరంలోని 36వ డివిజన్‌లో పల్లెపల్లెకు బీజేపీ.. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో కలిసి ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. అనంతరం డివిజన్‌లో ఈస్టర్ వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కుసుమ సతీష్, ఆడెపు వెంకటేష్, కోట సతీష్, శివ, రాజేంద్రప్రసాద్, మార్టిన్ లూథర్, పుప్పాల శ్రీనివాస్, రాకేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేద్దాం

ఖిలా వరంగల్: భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతానికి కృషి చేద్దామని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ పిలుపునిచ్చారు. వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలో బీజేపీ, ఓబీసీ మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, రాజ్‌కుమార్, రంజిత్, వంశీ, బిల్లా కిషోర్, నరేందర్, వేణు, అమృత్, వినయ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

వడుప్సా సభ్యుల సంక్షేమానికి కృషి



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న డాక్టర్ పరంజ్యోతి

ఖిలా వరంగల్: వడుప్సా సభ్యుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తామని వడుప్సా ఖిలా వరంగల్ జోన్ నూతన అధ్యక్షుడు ముక్కెర రవీందర్, కార్యదర్శి దాసి సతీష్‌మూర్తి అన్నారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని టాలెంట్ హైస్కూల్ ప్రాంగణంలో నీసా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జె.ఎస్.పరంజ్యోతి అధ్యక్షతన వడుప్సా ఖిలా వరంగల్ జోన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథులుగా పరంజ్యోతి, కొమ్మినేని భూపాల్‌రావు, వెంకటేశ్వర రావు, ఆడెపు శ్యామ్, శ్రీధర్, బిల్లా రవి, జ్ఞానేశ్వర్‌సింగ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సుధీర్, గోపు ప్రవీణ్, విశ్వనాథ్, ముల్కల శరత్‌బాబు, బండి అవినాష్, కుసురి శ్రీను, అగపాటి రాజు, కూచన కవిత, బండి చక్రపాణి, ఈసీలు ఎం.శ్రీధర్, సింగారపు రాజు, ఏఆర్‌వై.రాజు, కే.రవి, కనకయ్య, విలియం, మోహన్, డెల్లా శ్రీను, వెంకట్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

పెరిక కుల కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

నయీంనగర్: హనుమకొండ జిల్లా పెరిక కుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నయీంనగర్‌లోని గీతాంజలి కళాశాలలో ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు గజవెల్లి వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి రామినేని రాజేష్, కోశాధికారి బుద్దె గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ల ఈశ్వర్‌కుమార్, ప్రచార కార్యదర్శి అచ్చ జగన్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులతో రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి విజయ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రామినేని రాజేష్, వద్దె చంద్రమౌళి, ముడిద దామోదర్, తీర్థాల పురుషోత్తం, నాంసాని చంద్రశేఖర్, అక్కల సంపత్, బిల్లా సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

‘బలగం’తో ఒకే వేదికపై గ్రామం



సినిమా తిలకిస్తున్న ప్రేక్షకులు



నటుడిని సన్మానిస్తున్న చీఫ్ విప్, నగర మేయర్

హసన్‌పర్తి: ఒకప్పుడు గ్రామాల్లో వీధి నాటకలు, బుర్రకథలు, చిరుతల రామాయణం, ప్రొజెక్టర్ల ద్వారా సినిమాలు ప్రదర్శించే వారు. అయితే కాలక్రమేనా టీవీలు, థియేటర్లు, స్మార్ట్ ఫోన్‌లు అందుబాటులోకి రావడంతో అవి కనుమరుగయ్యాయి. ఈక్రమంలో బలగం సినిమా మళ్లీ గ్రామాన్ని ఒకే వేదికపై తీసుకొచ్చింది. నగరంలోని రెండవ డివిజన్ వంగపహాడ్‌లో బలగం సినిమాను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం రాత్రి మూడు ఎల్ఈడీ స్క్రీన్‌లలో ప్రదర్శించారు. గండు కమల్‌యాదవ్, గండు కొంరయ్య జ్ఞాపకార్థం పీఏసీఎస్ మాజీ చైర్మన్ గండు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. సుమారు రెండు వేల మంది ప్రజలు వీక్షించారు. సినిమాలోని సన్నివేశాలను తిలకిస్తూ ప్రేక్షకులు కంటతడి పెట్టారు.

‘బలగం’ వీక్షించిన చీఫ్ విప్, మేయర్

వరంగల్ అర్బన్: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సమీపంలోని ఓ సినిమా థియేటర్‌లో శనివారం రాత్రి బలగం సినిమాను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సతీసమేతంగా, నగర మేయర్ గుండు సుధారాణి వీక్షించడం జరిగింది. అనంతరం బలగం చిత్రంలో అంజన్న పాత్రలో నటించిన బాబన్నను వారు సన్మానించారు.

‘వారాల’ను ఓబీసీ జాబితాలో చేర్చాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

హసన్‌పర్తి: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్ కోరారు. ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో వారాల కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. పాపిశెట్టి నర్సింహరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుల సభ్యులను ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వారాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోరిగింజ శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మీనారాయణ, పావుశెట్టి వెంకటేశం, డాక్టర్ గౌరిశెట్టి సత్యనారాయణ, గంగాధర్, రాజేష్, కోశాధికారి రమణయ్య, రాష్ట్ర కార్యదర్శి గుండమీది రవీందర్, జిల్లా అధ్యక్షుడు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యపై అవగాహన కలిగి ఉండాలి

హన్మకొండ: విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి విద్యార్థుల్లో పెరుగుతోందని, అయితే ముందుగా విదేశీ విద్య, అక్కడున్న సౌకర్యాలు, అవకాశాలు, ఇతర అంశాలపై అవగాహన ఏర్పరుచుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎక్సెల్లా ఆధ్వర్యంలో విదేశీ విద్యపై ఆదివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చాలా మంది విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ అడ్మిషన్ ఎలా పొందాలో తెలియక ఇబ్బంది పడుతున్న వారికి ఎక్సెల్లా సంస్థ సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సెల్లా సంస్థ చైర్మన్ అరసవిల్లి అరవింద్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోజనం కలిగించాలి

హన్మకొండ కల్చరల్: విదేశాలలో విద్యనభ్యసించాలనే ఆసక్తి గల విద్యార్థులకు ప్రయోజనం కలిగించేలా సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. నయీంనగర్‌లో యూఎస్ అడ్మిషన్స్ సంస్థను చీఫ్ విప్ ఆదివారం ప్రారంభించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ మాట్లాడుతూ యూఎస్ అడ్మిషన్స్ సంస్థ పర్యవేక్షణ లభించినప్పుడే విదేశాల్లో విద్య, ఉపాధి పొందగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ, కార్పొరేటర్ చెన్నం మధు, వద్దిరాజు గణేష్, పొట్లపల్లి శ్రీనివాసరావు, దాసరి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఏసీపీ జూపల్లి శివరామయ్య, వరంగల్ దర్శన్ చైర్మన్ రమేష్‌బాబు, ఈటల భద్రయ్య, బుచ్చిబాబు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారుడు నరేంద్రకు నివాళి



నరేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేస్తూ..

కాశిబుగ్గ: తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ సీనియర్ నాయకుడు ఆలె నరేంద్ర వర్ధంతిని కాశిబుగ్గ శివాలయం గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ తూర్పు నాయకుడు కుసుమ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నరేంద్ర కీలక భూమిక పోషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, బైరి శ్యాంసుందర్, కోమాకుల నాగరాజు, హరీశ్, కోట సతీష్, దీన్‌దయాల్, విక్రమ్, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేడు 49వ డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడోయాత్ర

హన్మకొండ: కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఈనెల 10న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్‌లో సాగుతుందని ఆ పార్టీ వర్గాలు తెలిపారు. కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం ఉదయం 9గంటలకు హనుమకొండ సుబేదారిలోని ఫారెస్ట్ ఆఫీస్ క్రాస్ రోడ్డు నుంచి హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభిస్తారు. రెవెన్యూ కాలనీ, శ్రీనివాస్ సెలూన్, ప్రగతినగర్ రోడ్డు నంబర్ -1, ప్రగతినగర్ రోడ్డు నంబర్ -2, నాగేంద్రనగర్, ప్రకాష్‌రెడ్డి పేట, జీసస్ విగ్రహం మీదుగా సాగి జులైవాడ వద్ద పాదయాత్ర ముగుస్తుంది.

నేడు మెగా రక్తదాన శిబిరం

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లో జీఆర్‌కే యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకుడు గంట రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జీఆర్‌కే యువసేన ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

ఉచిత దంత వైద్యశిబిరం



హసన్‌పర్తి: శ్రీవినాయక మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో 65వ డివిజన్ చింతగట్టులో ఆదివారం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మందిని పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.దినేష్ వర్మ, డాక్టర్ పి.సుప్రియ, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, వినాయక మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ చైర్మన్ పుల్లా సదానందం, స్థానికులు నద్దునూరి నాగరాజు, రాజ్యలక్ష్మి, ధర్మవీర్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణ పనుల పరిశీలన

హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని బడే మసీదు ప్రాంతంలోని మసీదు విస్తరణ నిర్మాణ పనులను చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మసీదు కమిటీ సభ్యులు నయీముద్దీన్, ఆరిఫ్, సాజిద్, జిలాని పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ న్యాయవేదిక అధ్యక్షుడిగా కలకోటి శ్రీధర్



వరంగల్: విశ్వ బ్రాహ్మణ సామాజిక న్యాయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కలకోటి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్‌లో ములుగు రోడ్డు సమీపంలోని జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారపు భాస్కరాచారి అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. సమావేశంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు యేషబోయిన సాంబయ్య యాదవ్, వెంకటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

ఆత్మకూరు : సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దామెర క్రాస్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హసన్‌పర్తి: ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల పూర్వ విద్యార్థుల (1983లో పదో తరగతి) కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం భీమారంలోని తులసీగార్డెన్‌లో ఆదివారం జరిగింది. దేశ, విదేశాల్లో ఉంటున్న పూర్వ విద్యార్థులు తమ కుటుంబాలతో సహా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాటి గతస్మృతులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకిషన్, ధర్మప్రకాష్, కె.వి.గోపాల్, అంకం సతీష్‌కుమార్, ఈశ్వర్‌సింగ్, రాజేందర్, విజయ్, శివారెడ్డి, నరసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.